# క్రీస్తునందు స్వాతంత్ర్యం

## Freedom in Christ

### ఉపోద్ఘాతం

*కాబట్టి భోజన పదార్థము వలన నా సహోదరునికి అభ్యంతరము కలిగిన యెడల, నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయ కుండుటకై నేనెన్నటికిని మాంసము తినను. 1 కొరింథీ. 8:13*

ఈ లేఖనం పౌలు ఆలోచనా సరళిని తొమ్మిదో అధ్యాయంలోనికి మరియు పంతొమ్మిది అలంకారిక ప్రశ్నల సముదాయంలోనికి తీసుకెళ్లడానికి ఒక పరివర్తన సూత్రంగా (transitional principle) పని చేసింది. కొరింథీ సంఘ సభ్యులు గనుక ప్రశ్నలను గూర్చి ఆలోచిస్తే వారికి జవాబులు తెలిసే వుంటాయని పౌలు భావించాడు. ఈ పాఠం కోసం 1 కొరింథీ. 9:1-27 పాఠ్య భాగమై వుంది.

మన గత పాఠంలో మనం స్వాతంత్ర్య జీవ సూత్రాన్ని నేర్చుకున్నాం; కాబట్టి, మనం మొదటి ప్రశ్నకు జవాబు చెప్పగలం, “నేను స్వతంత్రుడను కానా?” మనం స్వతంత్రులమే; అయినా సరే, మనం ఎన్నుకున్న దానిని అభ్యసించడానికి ముందు మన చేత మరొక మూడు ప్రశ్నలు తప్పక జవాబు పొందుకోవాలి; నేనొక దేవుని కుమారినిగా **క్షేమాభివృద్ధిని** కలుగజేసే నిమిత్తం ఏం చేయడానికి స్వతంత్రుడను? చేయడానికి నాకున్న స్వాతంత్ర్యతను బట్టి **లోపరచుకొనబడతానా?** ఇది దేవుని సంఘంలోని ఇతర సభ్యుల కోసం **చేయదగినదేనా?** 1 కొరింథీ. 6:12; 10:23 చూడండి.

తొమ్మిదో అధ్యాయంలో ఉన్న మరొక పద్దెనిమిది ప్రశ్నలకు జవాబులను కనుగొనడంలో మనకు సహాయపడే మరికొన్ని లేఖనాలను మనం చూద్దాం. మనం వ్యాఖ్యాన సహిత పనిని చేస్తున్నామని దయచేసి మనస్సులో గుర్తు పెట్టుకోండి. కొరింథీయులకు పౌలు వ్రాసిన పత్రికలలోని సారాంశ భావం కోసం మనం ఎదురచూస్తున్నాం. దేవుని రాజ్య పౌరుల కొరకైన యేసు రాజ్యమందలి జీవిత సూత్రాల కోసం మనం ఎదురు చూస్తున్నాం. “ఇక్కడ మరియు ఇప్పుడు” అనే సందర్భానికి మనం తీసుకువచ్చే సారాంశం ఇదే. వ్రాయబడిన రెండు పత్రికలను గూర్చి 1 మరియు 2 భాగాలలో చారిత్రాత్మక మరియు సాహిత్యపర విశ్లేషణలను చేసాం. ఈ పత్రికలు పొందుకోబడిన చోట “అప్పుడు మరియు అక్కడ” అనే సందర్భంలో ఏం జరిగిందో దానిని గూర్చిన విశాల దృక్పథాన్ని మనం కలిగియున్నాం. ఇది వివరణాత్మక శాస్త్రం (exegesis) అని పిలువబడుతుంది. మనం పత్రికల గుండా ముందుకు వెళ్లుచుండగా ఇప్పటికీ ప్రతీ ఆలోచనలోని లేదా ప్రతీ పేరాగ్రాఫ్‌లోని చారిత్రాత్మక సందర్భాన్ని అర్థం చేసుకోవడానికి తప్పకుండా వివరణాత్మక సామీప్యాన్ని ఉపయోగించాలి.

మనం పత్రికల నిర్మాణ రూపాన్ని ఇక్కడ మరియు ఇప్పుడు అనే సందర్భానికి తీసుకు రాలేము. సారాంశంలో మనం నేర్చుకున్న జీవ సూత్రాలను మన ప్రస్తుత సమయానికి తీసుకు రాగలం. దేవుని వాక్యానికి నిత్యమూ అన్వయింపబడే గుణం వుంది. కొన్ని సూత్రాలు దేవుని రాజ్యమందలి క్రైస్తవుని నిత్యజీవం కోసమే వున్నాయి. ఇతర సూత్రాలు క్రీస్తు మరియు దేవుని రాజ్యం కోసమే వున్నాయి. (ఎఫెసీ. 5:5). ఆయనకు మరియు మనకు తండ్రియైన దేవుని యొద్దకు బిడ్డల్ని తీసుకురావడానికి తన తండ్రి రాజ్యము పై యేసుకు అధికారమివ్వబడింది (హెబ్రీ. 1:8, 9; 2:10). సభ్యులు ఇంకా “ఆదాములో, క్రీస్తునందు” ఉండగా యేసు రాజ్యం ఆయన శరీరం వలె పని చేస్తుండగా “ఇక్కడ మరియు ఇప్పుడు” అనే సందర్భాలకు మనం అన్వయించుకోగలిగే సూత్రాల కోసం ఎదురు చూస్తాం. దేవుని రాజ్యం కేవలం ఒక్కటి మాత్రమే వుంది తీర్పు దినం తర్వాత యేసుక్రీస్తు అధికారం కలిగియున్న “భూమ్యాకాశాల” భాగాన్ని ఆయన దేవుని యొద్దకు చేరుస్తాడు (మత్తయి 28:18; 1 కొరింథీ. 15:24).

### పాఠం

*నేను స్వతంత్రుడను కానా?*
*నేను అపొస్తలుడను కానా?*
*మన ప్రభువైన యేసును నేను చూడలేదా? ప్రభువునందు నా పనికి ఫలము మీరు కారా? ఇతరులకు నేను అపొస్తలుడను కాకపోయినను మీ మట్టుకైనను అపొస్తలుడనైయున్నాను. ప్రభువునందు నా అపొస్తలత్వమునకు ముద్రగా ఉన్నవారు మీరే కారా? 1 కొరింథీ. 9:1, 2.*

పౌలు అపొస్తలత్వం యొక్క చెల్లుబాటుపై ఎవరో దాడి చేస్తున్నారనేది స్పష్టం. 1 కొరింథీ. 4:1-5లో ఇలాంటి సంఘటన జరుగుతుందనడానికి కొంత సమాచారం ఉంది. 1వ భాగం, మూడో పాఠంలో వున్న చారిత్రాత్మక విశ్లేషణను చూడండి. మనం మొట్ట మొదట గుర్తించాల్సిన సూత్రం ఏమిటంటే పౌలు అపొస్తలత్వానికి కొరింథీ సంఘం కేవలం ముద్ర మాత్రమే కాదు అతడు ప్రకటించి, బోధించిన దానికి ఫలమై వుంది.

దేవుని వాక్యాన్ని ప్రకటించి, బోధించే వారు ఎలా కడుతున్నారో జాగ్రత్త కలిగియుండాలి (1 కొరింథీ. 3:10). మనం వ్రాయబడిన దానిని అతిక్రమింపము (1 కొరింథీ. 4:6). మనకు శిష్యుల్ని తయారు చేసుకోవడానికి మనం ప్రయత్నించటం లేదు; కాబట్టి, దేవుని రాజ్యాన్ని ప్రకటించి, బోధించడానికి “జ్ఞానయుక్తమైన తియ్యని మాటల”పై మనం ఆధారపడము (1 కొరింథీ. 2:4, 5; 4:20; 2 కొరింథీ. 10:10, 11). ఒక ఉపదేశకుని మరియు ఒక బోధకుని పనితనాన్ని గూర్చి 2 కొరింథీ. 3:3-6లో వివరించబడింది. మన పని వలన కలిగిన ఫలం యొక్క నాణ్యతే తీర్పు దినమున చర్చాంశమై వుంటుందని మనం నమ్మవచ్చు. దయచేసి ఈ లేఖనాన్ని జాగ్రత్తగా చదివి క్రింది సంగతులను గమనించండి:

1. పరిపక్వత గల ప్రతీ సభ్యుడు పత్రికను క్రీస్తు నుండి వచ్చిన పత్రికగా చదువుతాడు. యేసు ద్రాక్షవల్లి, క్రైస్తవులు తీగెలు. ఫలించని ప్రతి తీగెను తీసిపారవేసే తోటమాలి దేవుడే (యోహాను 15:1-8).

2. పరిశుద్ధాత్మ వ్యక్తిత్వం చేత దేవుని యొద్ద నుండి ఒక జ్ఞానయుక్తమైన వర్తమానాన్ని ఇవ్వడం ద్వారా పౌలును ఒక సమర్థవంతమైన ఉపదేశకునిగా మరియు బోధకునిగా యేసు తయారు చేసాడు (యోహాను 16:15; 1 కొరింథీ. 2:11-13). ఈ వర్తమానం, క్రైస్తవుని పరిశుద్ధత కోసం పరిశుద్ధాత్మని సాధనమై (tool) వుంది (2 థెస్స. 2:13-15).

3. దేవుని సంఘంలోని ప్రతీ సభ్యుడు యేసు రక్తమందలి క్రొత్త నిబంధన వలన దేవునితో సమాధానపరచబడ్డాడు (2 కొరింథీ. 5:14-18). కాబట్టి, మనలో ఆయన పరిశుద్ధపరిచే పనిని సంపూర్తి చేసే నిమిత్తం పరిశుద్ధాత్మ మనతో సహవాసం చేసే ప్రజలమై వున్నాం (1 కొరింథీ. 2:14; 2 కొరింథీ. 13:14).

4. ఒక పెద్ద యొక్క విజయవంతమైన ఉపదేశం మరియు బోధల ఫలితం అనేది దేవుని మనస్సు నుండి పరిశుద్ధాత్మ పొందుకున్న వర్తమానం చేత ప్రతి సభ్యుని హృదయం వ్రాయబడాలని (ముద్రించబడాలని) వుంది (1 తిమోతి 5:17). ఆదివారం ఉదయాన ఎంత మంది వచ్చారో లెక్క పెట్టటం మరియు చందా ఎత్తబడటం ఒక రకమైన విజయాన్ని సూచించవచ్చు, కాని ఇది ఈ లేఖనంలో చేర్చబడలేదు.

పౌలు జ్ఞాపకం చేసిన ప్రశ్నలన్నిటిలో రెండు ప్రశ్నలు తప్ప, మిగతావన్నీ దేవుని వాక్యాన్ని బోధించి ప్రకటించే క్రైస్తవుల కోసమైన ఆర్థిక లేదా భౌతిక సహాయానికి సంబంధించినవై యున్నాయి. ఒక ప్రశ్న "విశ్వాసురాలైన భార్యను వెంటబెట్టుకొని తిరుగుటకు" అధికారాన్ని గూర్చి వుంది. 1 కొరింథీ.9:5. వివాహం చేసుకోవడాన్ని గూర్చి తన మనస్సును మార్చుకున్నట్లు పౌలు చెప్పటం లేదు. అతడు తన మనస్సును మార్చుకోవడానికి స్వాతంత్ర్యతను కలిగియున్నాడు, కాని కేవలం దైవిక సూత్రం ప్రకారం వుండాలి; అంటే ఆ వ్యక్తి లింగభేదమున్న వ్యక్తై వుండాలి మరియు విశ్వాసియై వుండాలి (1 కొరింథీ.7:39, 40; 6:14). మరొక ప్రశ్న; "పందెపు రంగమందు పరుగెత్తు వారందరు పరుగెత్తుదురు గాని యొక్కడే బహుమానము పొందునని మీకు తెలియదా?" సంఘ సభ్యులకు అతడిచ్చే హెచ్చరిక ఏమిటంటే "అటువలె మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి." 1 కొరింథీ.9:24. అనేక మంది పందెపు రంగంలో ఉన్నప్పటికినీ, ప్రతి ఒక్క నమ్మకమైన క్రైస్తవునికి ఒక బహుమానం ఉంది (లూకా 18:28-30). నమ్మకమైన క్రైస్తవులకు వున్న బహుమానం ఏమిటంటే దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోవటం మరియు ఆయన రాజ్యమందున్న నిత్యజీవాన్ని స్వతంత్రించుకోవటమై వుంది (యాకోబు 1:12; 2:5; ప్రకటన 21:7).

"నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయకూడదు." ద్వితీయోప. 25:4. పౌలు అడిగాడు, "దేవుడు ఎడ్ల కొరకు విచారించుచున్నాడా;" 1 కొరింథీ. 9:9. ఎవరైనా ఈ సామెతను చెప్పగలరు, "నీతిమంతుడు తన పశువుల ప్రాణమును దయతో చూచును. భక్తిహీనుల వాత్సల్యము క్రూరత్వమే." సామెతలు 12:10. పౌలు తాను మోషే ఆజ్ఞను పోల్చిన విధానం తప్పు అర్థం అయ్యేలా సాహసం చేయలేదు. అతడు ఎద్దును ఒక సైనికునితో, సేద్యగానితో, కాపరితో, దున్నేవానితో, త్రొక్కించే వానితో మరియు ఆలయ యాజకులతో భర్తీ చేస్తున్నాడు (9:7-13). వీటిలో ఒక్కొక్కటి ప్రభువు ద్రాక్షతోటలో పనిచేసే ఒక బోధకుడ్ని లేదా ఉపదేశకుడ్ని సూచిస్తున్నాయి. మన ప్రశ్న ఇలా ఉండాలి; "ఈ మాటలన్నీ దేని గురించి?"

కొరింథీలో సువార్తీకరణ పర్యటన సమయంలో పౌలు అక్కడ పద్దెనిమిది నెలల పాటు వున్నప్పుడు ఈ సూత్రాన్ని బోధించటంలో విఫలమయ్యాడా? లేదు, అతడు తనకు తానుగా వారికి బోధించిన వాటిని క్రియ జరిగించేలా సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి అలంకార రూపక ప్రశ్నలను ఉపయోగించాడు. ఆత్మీయ విత్తనాన్ని విత్తేవారు "రాజ్య విత్తనాన్ని" పొందుకునే వారి నుండి భౌతిక సహాయం పొందటానికి ఎలా హక్కు కలిగియున్నారో ఆ సూత్రాన్ని బట్టి వారు అర్థం చేసుకున్నారు (మత్తయి 13:19; లూకా 8:11; 1 కొరింథీ. 9:11). వారు దీనిని అర్థం చేసుకుని అప్పటికే ఈ సూత్రాన్ని వారు పాటిస్తున్నారు (9:12). కొరింథీ సంఘం కొంత మంది ప్రజలకు సహాయం చేస్తూ ఉంది. అది దొంగ అపొస్తలులలో ఒకరు గాని లేదా వారి చేత ప్రభావితం చేయబడిన వ్యక్తి గాని కావచ్చు (2 కొరింథీ. 11:7-15).

పౌలు తనకు తానే కొరింథీ సంఘం నుండి భౌతిక సహాయం పొందడానికున్న హక్కును స్వీకరించడానికి బోధకులకు, ఉపదేశకులకు సంఘం సహాయం చేయాలని చాలా జాగ్రత్తగా ఒక ప్రక్కన "డప్పు కొడుతూనే" **సహాయం పొందకుండా ఉన్నందుకు** అతని ఉద్దేశాన్ని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరత ఉంది. పౌలు దేవుని వాక్యాన్ని బోధించి ప్రకటించిన అపొస్తలుడు (1 తిమోతి 2:7; 2 తిమోతి 1:11). బ్రతకడం కోసం పని చేసే విషయంలో అతడు బర్నబాతో పాటు మినహాయింపు కలిగియున్నాడు (1 కొరింథీ. 9:6). లోకంలో ఉన్న చాలా మంది ప్రజలు "పని చేయక పోవటం" అనే దానిని తమ జీవితకాల గురిగా చేసుకున్నారు. మరికొంత మంది మత వ్యాపారంలోకి ప్రవేశించడం చేత తమ గురిని చేరటానికి ఒక మార్గాన్ని కనుగొన్నారు (యూదా 12-16). పౌలు తనకు తానే థెస్సలోనికయ సంఘంలో క్రొత్తగా చేరిన సభ్యులతో వారి స్వంత "చేతులతో పని చేయుటయందు" ఆశ కలిగియుండాలని చెప్పాడు. 1 థెస్స. 4:11. ఇంకొంచెం స్పష్టంగా అతడు తన రెండో పత్రికలో ఇలా వ్రాసాడు, "మరియు మేము మీ యొద్ద ఉన్నప్పుడు -ఎవడైనను పని చేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి

గదా.'' 2 థెస్స. 3:10. హెబ్రీ గ్రంథకర్త సోమరితనాన్ని మరియు రక్షణ కోల్పోవడానికి మధ్య సంబంధాన్ని చూపించాడు (హెబ్రీ. 6:9-12). యేసు సోమరితనాన్ని చెడుతో (దుష్టత్వంతో) కలుపుతున్నాడు (మత్తయి 25:26).

పౌలు చేసినట్లుగా అదే విధానంలో దేవుని వాక్యాన్ని బోధించి ప్రకటించే పెద్దలు సహాయాన్ని పొందటానికి అర్హత గలవారే గనుక వారు ఒక లౌకికపరమైన ఉద్యోగం కోసం తమ సమయాన్ని ఉపయోగించాల్సిన అవసరం లేదు (1 తిమోతి 5:17, 18). అపొస్తలుడు మరియు పెద్ద అనే వారు ఒక కార్యాలయమై యున్నారు. ఇప్పుడు ఇంక అపొస్తలులు ఎవరూ లేరు. మనకు క్రొత్త నిబంధనలో దేవుని వాక్యం ఉంది. ప్రకటించటం మరియు బోధించటం అనేది ఒక పని చేసే కార్యక్రమమై వుంది. పూర్తి సమయం పౌలు లాగా ఈ విధానంలో పెద్దలు పని చేసినప్పుడు, వారొకవేళ తినడానికి పని చేయాల్సి వస్తే వారు చూస్తున్న సంఘం చేత తప్పక సహాయం అందుకోవాలి. నా చేత వ్రాయబడిన పుస్తకంలో దేవుని రాజ్యము, 5వ భాగంలో పదమూడో పాఠం సంఘ ప్రభుత్వం అనే పాఠాన్ని చూడండి. (దీనిని మీరు వెబ్‌సైట్‌లో కూడా చదవచ్చు http:www.kingdomofchrist.info).

ఇది ఉపదేశకులకు మరియు బోధకులకు సహాయం చేయడాన్ని గూర్చిన దైవిక సూత్రమై వుంది మరియు ఈ సూత్రం అన్వయింపుగా వుంది. పెద్దలకు సంబంధించి పౌలు తిమోతికి వ్రాసిన తన పత్రికలో క్రొత్త నిబంధన గ్రంథమందు రెండోసారి మరియు చివరి సారి ద్వితీయోప. 25:4ను చెప్పాడని గమనించండి. అలాగే అతడు బోధకులకు మరియు ఉపదేశకులకు ఇరువురికీ ఆజ్ఞను అన్వయించాడని గమనించండి. మనం సాధారణంగా "సహాయం మరియు ఉపదేశకుడు" గురించే కాని "సహాయం మరియు బోధకుడు" గురించి ఆలోచించము ఇది అసంభవంగా కన్పిస్తుందా? "ఎద్దు" పోలిక అనేది బోధకుడ్ని (teacher) కూడా ఎలా కలుపుకుంటుందో మనం ఎందుకని గ్రహించము? మనం గనుక ఈ పదాలను బైబిలులో అవి వాడబడిన విధానంలో ఉపయోగిస్తే, ఉపదేశకుని (preacher) కంటే బోధకుడే (teacher) మందతో ఎక్కువ సమయం గడుపుతాడు.

"ఉపదేశకుని కల్పిత కథ" అనేది కొరింథీ సంఘంలో విభజనకు కారణమయ్యింది. 3వ భాగం, ఒకటో పాఠాన్ని చూడండి. సామాన్యంగా సహాయాన్ని ఉపదేశకునికి సంబంధించిందిగా ప్రజలు చూడటానికి అదే కల్పిత కథ కారణం కావచ్చు. ఉపదేశకుడు (preacher) అనే పదం నాయకుని లక్షణాలను సూచించదు. ఉపదేశకులు ప్రకటిస్తారు. అదే వ్యక్తి అతడు ప్రకటించిన దానిని "క్రింది స్వరం"తో (sound down) చెప్పవచ్చు. క్రింద స్వరంతో చెప్పటం అంటే క్రింది స్థాయిలో ఉన్న వారికి సహితం అర్థమయ్యేలా వివరించటమే. ఇదే "బోధించటం." (to teach). తొమ్మిదో అధ్యాయంలో ఉంది ఈ సమస్య కాదు. ఆత్మీయ సంగతులను తెలియజేసే వారికి సహాయం కావాలని పౌలు కోరుతున్నాడు. ఉపదేశకులు మరియు బోధకులు ఇరువురు వీటిని చేస్తారు. మనం ఒకరికి సహాయం చేసి ఇంకొకరికి చేయకూడదని తలంచాల్సిన అవసరం లేదు. "వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను." గలతీ. 6:6. పౌలు తాను కొరింథుకు వెళ్లే దారిలో గలతీయలో బోధించిన దైవిక సూత్రం ఇదే. అతడు తప్పకుండా ఇదే సూత్రాన్ని కొరింథీయులకు బోధించి ఉంటాడు. కాబట్టి, బోధకులు (teachers) కూడా ఉపదేశకులు (preachers) వలె అదే విధమైన గుర్తింపును పొందుకోవాలి. ఇదే దేవుని జ్ఞానం.

కొరింథీ సంఘం సహాయం చేస్తున్న వారిలో ఒకరు గాని కొందమంది గాని చెడ్డవారై ఉన్నారు. పరిపక్వత గల ప్రజలందరూ పాపులే. కొంతమంది చెడ్డ పాపులై ఉన్నారు. వారు చేస్తుంది దుర్నీతి అని వారికి తెలుసు కాని వారు చేస్తారు. పాపులు తమను తామే బాధపరచుకుంటారు. చెడ్డ ప్రజలు ఇతరుల్ని బాధపెడతారు. ఇలాంటి వ్యక్తిత్వం గలవారు కొరింథీ సంఘంలో "రెవరెండ్" పాత్రను పోషిస్తున్నారు, అనేక మంది సంఘ నాయకులు దీనిని ఈ రోజు ఒక గొప్ప సంగతిగా భావిస్తున్నారు. క్రైస్తవులు దైవభయంతో దేవుడ్నే పూజించాలి కాని మనుష్యులను కాదు (కీర్తన 33:8). "ఆయన తన ప్రజలకు విమోచనము కలుగుజేయువాడు. తన నిబంధన ఆయన నిత్యముగా ఉండ నిర్ణయించువాడు. ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది." కీర్తన 111:9. ఈ పేరు దేవునికి మాత్రమే సంబంధించింది, ఎందుకంటే దేవుడు జరిగించిన సంగతులను లేదా జరిగిస్తున్న సంగతులను ఏ సంఘ నాయకుడూ చేయలేదు లేక చేయలేడు. కొంత మంది కొరింథీ సంఘ సభ్యులు ముఖం మీద కొట్టబడ్డారు. వారు నీచంగా నడుచుకున్నారు. సంఘంలో ఇతరుల కంటే మరింత పరిశుద్ధులమని చెప్పుకునే ప్రజలే నీచంగా నడిచేవారైయున్నారు. మనమంతా కృప చేత రక్షించబడిన పాపులం. మనమంతా శిష్యులమై యున్నాం -అంటే నేర్చుకునేవారమైయున్నాం. ఏ క్రైస్తవుడూ అభివృద్ధి చెందలేదు, మనమంతా అభివృద్ధి చెందుతూ ఉన్నాం. సభ్యులమై అధికార సింహాసనాన్ని పొందుకున్న వ్యక్తి వారిభౌతిక ఐశ్వర్యంనుండి వారినివెళ్లగొట్టాడు. సంఘం ఈ ఉపదేశకునికి లేదా బోధకునికి సహాయం చేస్తూ వుంది. ప్రజల్ని పీడించే ఈ వ్యక్తులు పౌలు మాటల్లో, "అవివేకులు," కారణం లేని మనుష్యులు. అది దైవిక సూత్రం అయినప్పటికినీ, ఆర్థిక సహాయాన్ని స్వీకరించకూడదని పౌలు ఏ సందర్భంలో నిర్ణయం తీసుకున్నాడో అర్థం చేసుకోవడానికి మనకు సహాయం చేసే వివరణాత్మకమైన చారిత్రాత్మక విశ్లేషణ ఇది. సమస్తానికి ఇది ఒక సమయం మరియు స్థలమై యున్నది. మనం దీనిని పాఠంలో తర్వాత చూద్దాం.

*మీరు వివేకులైయుండి సతోషముతో అవివేకులను సహించుచున్నారు. ఒకడు మిమ్మును దాస్యమునకు లోపరచినను, ఒకడు మిమ్ము మ్రింగివేసినను, ఒకడు మిమ్ము వశపరచుకొనినను, ఒకడు తన్ను గొప్పచేసికొనినను, ఒకడు ముఖముమీద మిమ్మును కొట్టినను మీరు సహించుచున్నారు. మేము బలహీనులమైయున్నట్టు అవమానముగా మాటలాడుచున్నాను. ఏ విషయమందు ఎవడైన ధైర్యము కలిగియున్నాడో, ఆ విషయమందు నేను కూడా ధైర్యము కలిగినవాడను; అవివేకముగా మాటలాడుచున్నాను సుమా. 2 కొరింథీ. 11: 19-21*

అనే మాట ఆధారంగా వేలకు వేలమంది ఉపదేశకులు మరియు కొద్ది మంది బోధకులు సహాయం పొందే హక్కును తిరస్కరించలేదు. ఇప్పటికీ, ఈ రోజుకీ కూడా విశ్వమంతటిలో వారంలోని ప్రతీ మొదటి రోజున వేదిక మీద నిలబడే వేల కొలది మంది వ్యక్తులు బ్రతకడానికి "పని చేయనివారే" 1 కొరింథీ. 9:6. చాలా మంది తమ జీతాలను సంఘంలోని కొంత మంది తమ జీవితాలను సంఘంలోని కొంత మంది నాయకులతో ఒప్పందం చేసుకుంటారు. వీరు సుమారు రూ. 50,000/- నుండి ఒక కోటి రూపాయల వరకు ఉండే సంవత్సర ఆదాయం మీద ఒప్పుకుంటారు. ఇప్పుడు అమెరికాలో మెగా చర్చెస్‌గా పిలువబడుతున్న సంఘాలు అమితంగా డబ్బు కూర్చుకోవటానికి మరియు ఇతర లాభాల కోసం పురుషులతోను, స్త్రీలతోను జీత ఒప్పందాన్ని కుదుర్చుకుని సంవత్సర ఆదాయాలను నియమిస్తున్నారు. (http://www.truediscipleship .com అనే వెబ్‌సైట్‌లో రిచర్డ్ హోలర్‌మాన్ తెలియజేసిన "ఉపదేశకుల ప్రస్తుత ఆదాయం" (current income of preachers) అనే శీర్షికను చూడండి). "యెద్దు మూతికి చిక్కము పెట్టవద్దు" అని దేవుని యొద్ద నుండి మోషే పొందుకున్న మాటను పౌలు వాడియుండగా అది పెద్ద వ్యవహారమై వుంది. మొదటి శతాబ్దం మొదలుకొని ప్రతి తరంలోను ఇలా జరుగుతుంది. ఏ నగరంలోనైనా, ఏ పట్టణంలోనైనా లేదా ఏ గ్రామంలోనైనా ఈ వ్యక్తులు తమకు సహాయపడే సభ్యుల కనీస జీతం కంటే ఎక్కువ జీతాన్ని పొందుకుంటారు. వారు మరియు సంఘ సభ్యులు ఇది వాక్యానుసారమే అని చెప్పుకుంటారు. పౌలు చూపించిన పోలికలో యెద్దు ఉన్న చోట ఈ వ్యక్తి ఉన్నాడని వారు చెప్తారు. ఆత్మీయ పంటను నూర్చేవారు ఎవరో ఆఖరిగా నిర్ణయించే ఒకే ఒక్క వ్యక్తి యేసు (మత్తయి 7:21-23). ఈ పాఠంలో మనకున్న ఆసక్తి ఏమిటంటే ఆర్థికంగా సంఘంలోని ఒక వ్యక్తికి సహాయం చేయడం కోసం ఉన్న దైవిక సూత్రం. వారు అదే సంఘంలోని సభ్యులు కాకపోవచ్చు (ఫిలిప్పీ. 4:16).

సాధారణ చదువును మానేసి, కొన్ని లేఖనాలను కంఠస్థం చేసి, ఆతృతతో మాట్లాడటం నేర్చుకుని కొంత మంది అనుచరులను వెంట వేసుకుని వారి దగ్గర నుండి ప్రతీవారం పోగు చేసుకోవడం ఒక యౌవనస్థునికి చాలా తేలిక. ఇలాంటి స్వభావం కలదేదో అకయలోని సంఘాలలో జరుగుతుంది. అయినాసరే, "మానవ ప్రమాణాలలో ఒకరిగా ఉండటం అనేది సంఘంలోని యూదా సభ్యుని వలె ధ్వనింపచేయబడుతుంది. పౌలుతో సమానంగా పరిగణించబడాలని మరియు అతని కంటే ఎక్కువ శక్తివంతులని కోరిన వారిలో ఒకరు కావచ్చు. 2 కొరింథీ. 10:10, 12, 17; 11:3, 4, 12. ఈ రకమైన పద్ధతిలో ఒక ప్రజల గుంపును నియంత్రించటానికి పైనున్న లేఖన భాగాలలో పౌలును వ్యతిరేకిస్తున్న ప్రజల రకం కనబడుతుంది. 2 కొరింథీ. 11:16-21. విచారంతో చెప్పేదేమిటంటే, క్రీస్తు శరీరంగా పని చేయని సంఘాలలో ఈ రకమైన నియంత్రణ స్పష్టంగా ఉంది. కేవలం యేసు మాత్రమే దేవుని సంఘానికి శిరస్సు (1 కొరింథీ. 12:12-31). పెద్దలు అనేవారు ఆయన విచారణకర్తలే -గాని ఉపదేశకులు (preachers) కాదు (1 పేతురు 5:1-4). పరిచారకులు ఆయన సేవకులైయున్నారు (1 తిమోతి 3:8-10).

"అకయ ప్రాంతములయందు నేనీలాగు అతిశయపడకుండ, నన్ను ఆటంకపరచుటకు ఎవరి తరము కాదు." 2 కొరింథీ. 11:10. అని పౌలు ఇలా ఎందుకు చెప్పాడో మనం ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు. అతని అతిశయం దేనిని గూర్చి అంటే అతడు అకయలో ఉన్న సంఘాల నుండి భౌతిక సహాయాన్ని ఎన్నడూ స్వీకరించలేదు. అలాగే అతడు వ్రాసిన సమయంలో అతడు దానిని వెదకటం లేదు (1 కొరింథీ. 9:15). బహుశా సహాయాన్ని పొందుకుంటున్న ప్రజలు అతిశయపడకుండా అతడు కొట్టివేసే ఒక మార్గమిది (2 కొరింథీ. 11:7-12). ఇంకా ఇతర కారణాలు కూడా ఉండి ఉండవచ్చు, కాని అతని పోలికలో ఉన్న "ఎద్దు"తో గుర్తింప జేసుకోగలిగే వారికి సహాయం చేయాలని అతడు సంఘానికి ఎలా బోధిస్తున్నాడో ఇది వివరిస్తుంది; అయినా సరే, అతడు అర్హత పొందుకున్నప్పటికినీ, సహాయాన్ని స్వీకరించడు.

అతనికి మరియు కొంత మంది సభ్యులకు మధ్య లేవనెత్తిన ఉద్రేకాలను బట్టి ఇంకా ఇతర కారణాలు కొన్ని ఉండవచ్చు (2 కొరింథీ. 6:11-13). అతడు యెరూషలేములోని పేదలైన పరిశుద్ధుల కోసం కొరింథు నుండి "పోగుచేయాలని" అనుకున్న చందా అతనిలో ఒక ఆసక్తియై వుండవచ్చు. ఈ చందా అనేది అతని స్వంత పట్టణమైన తార్సును కుదిపివేయవచ్చని కొంత మంది ప్రజలు అనుకుంటూ ఉండి వుంటారు. మరి పౌలు ఇలా ఎందుకు చెప్పాడు, "కావున ఇట్టి సంగతులకు చాలినవాడెవడు? మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులమై ఉండక, నిష్కాపట్యముగలవారమును దేవుని వలన నియమింపబడిన వారమునైయుండి, క్రీస్తునందు దేవునియెదుట బోధించుచున్నాము." 2 కొరింథీ. 2:17. ఎందుకంటే ఒకటో శతాబ్దంలో చాలా మంది ప్రజలు ప్రకటించే మత వ్యాపారంలోకి దిగుతున్నారు. అందుకే పౌలు వారితో పాటు లెక్కించబడటానికి ఇష్టం కలిగియుండకపోవచ్చు. ప్రజల మనస్సులలో మరియు హృదయాలలో ఆత్మీయ విత్తనాన్ని పూర్తిగా సమర్పించుకున్న వారికి సహాయం చేసేలా కొరింథీయులకు పౌలు వ్రాసిన పత్రికల ద్వారా పరిశుద్ధాత్మ మూలంగా యేసు ద్వారా దేవుడు

మనకు దైవిక సూత్రాన్ని ఇచ్చిన సందర్భం ఒకటి ఉంది. పౌలు ఈ పత్రికలు వ్రాసిన సమయంలో కొరింథులో ఏం జరుగుతుందో ఆ సందర్భంలో మనం ఈ సూత్రాన్ని అర్థం చేసుకోవాలని అతడు కోరుతున్నాడు.

"వారి జీవితాన్ని పూర్తిగా సమర్పించుకోవటం" అంటే ఏంటో పౌలు వివరణను మనం వినాలని కోరుకుందాం. కొంత మంది దీనిని "పూర్తి సమయం ప్రకటించి బోధించటం" (full time preaching and teaching) అని పిలుస్తారు. పౌలు తిమోతికి వ్రాసిన చివరి పత్రికలో మరియు బహుశా అది అతని చివరి పత్రిక అయి వుండవచ్చు, అతడు "పూర్తి సమయం" అనే దాని అర్థాన్ని వివరించాడు. ఉపదేశకులకు మరియు బోధకులకు పరిమితమైన సమయం మరియు శక్తి వున్నాయి. అది ఎలా ఉపయోగించబడాలో క్రింద ఉన్న వాక్యం తెలియజేస్తుంది.

> *క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము. సైనికుడెవడును యుద్ధమునకు పోవునప్పుడు, తన్ను దండులో చేర్చుకొనినవానిని సంతోషపెట్టవలెనని యీ జీవన వ్యాపారములలో చిక్కుకొనడు. మరియు జెట్టియైనవాడు పోరాడునప్పుడు నియమప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు. పాటుపడిన వ్యవసాయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకొనవలసినవాడు. నేను చెప్పు మాటలు ఆలోచించుకొనుము; అన్ని విషయములయందు ప్రభువు నీకు వివేకమనుగ్రహించును.* 2 తిమోతి 2:3-7.

"పూర్తి సమయం" అనే నిర్వచనం సహాయం పొందే వారి చేతను మరియు ప్రభువు బ్యాంకు ఎకౌంట్‌లో నుండి చెక్కు వ్రాసే వారి చేతను అర్థం చేసుకోబడాలి. సంఘాలు ఇచ్చే డబ్బు ప్రభువుకు సంబంధించిందే. మనం కొన్ని సార్లు సంఘం యొక్క డబ్బు గూర్చి ప్రజలు మాట్లాడటం వింటాం. సంఘ నాయకులు ప్రభువు పనిని చేయటానికి ప్రభువు డబ్బుకు పరిచారకులైయున్నారు (2 కొరింథీ. 8:19). ప్రతి సభ్యుడు తన వ్యక్తిగత ప్రతిస్పందనలో దీనిని చేయడానికి ప్రేమ హృదయాన్ని అభివృద్ధి పరచుకునేలా ప్రభువు కార్యక్రమం సంఘం యెదుట ఉంచబడాలి (2 కొరింథీ. 8:10). డబ్బును గూర్చిన నిర్వాహకత్వం పారదర్శకంగా అందరికీ కన్పించే విధంగా ఉండాలి (2 కొరింథీ. 8:20, 21). ఇది ప్రకటించే వారికి మరియు బోధించే వారికి సహాయం చేసే విషయానికి అన్వయించబడుతుంది. ఇచ్చే వారికి కార్యక్రమం వివరించబడటానికి ముందు డబ్బును ఇవ్వడం అనేది వ్రాయబడలేదు ఒక ఆలోచన; "నీవు వారంలో మొదటి రోజున ఇవ్వు, మేం ఖర్చుపెడతాం లేదా ఇంకా డబ్బు ఉంటే మేం ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తాం" అనేది మనుష్యుల జ్ఞానం. మనుష్యుల జ్ఞానంలో ఉన్న బలహీనతను తొలగించి దేవుని జ్ఞానంలో నుండి శక్తిని కలిగియుండటానికి క్రైస్తవులకు సహాయం చేసేలా కొరింథీ పత్రికలు వ్రాయబడ్డాయి (1 కొరింథీ. 1:25). మానవుని పతనావస్థను ఆపటానికి లోక మతాల వైఫల్యమే మనుష్యుని జ్ఞానంలో ఉన్న బలహీనతకు ఒక చక్కటి ఉదాహరణ.

ఈ పాఠ్యాంశ సందర్భంలో, క్రైస్తవులుగా సహాయం పొందుకోవటం మరియు సంఘం మరియు సంఘం భౌతిక సహాయాన్ని ఇవ్వడం అనే వీటిని గూర్చిన సూత్రాలను బోధించటానికి కొరింథీ సంఘంలో ఏం జరుగుతుందో ఆ సందర్భంలో పౌలు తనను తాను ఉంచుకున్నాడు.

1. సహాయాన్ని స్వీకరించే వ్యక్తి తప్పకుండా పనిచేసే ఎద్దు పాత్రను నెరవేర్చటానికి ఇష్టపడాలి. పొలం ప్రభువుది మరియు దేవుని కుమారులుగా అభివృద్ధి చెందే ఉద్దేశం కొరకు క్రైస్తవులు దీనికి చేర్చబడుతున్నారు (1 కొరింథీ. 3:7-10). ఇది బోధకుని సంఘం కాదు మరియు ఉపదేశకుని సంఘం కాదు.

2. సువార్తయందు అతడు పనిచేసే దాని ప్రతిఫలం నుండి అతడి జీవనం వస్తుంది. ఒకవేళ అతడికి డబ్బు ఉంటే జీవించడానికి అతడికి సహాయం అవసరం లేదు (అతని కుటుంబాన్ని పోషించుకోవడం). ఒకవేళ అతడు జీవించడానికి ఆదాయం ఉంటే సంఘం నుండి సహాయం పొందటం అవసరం లేదు (1 కొరింథీ. 9:14). ఏదో ఒక రకంగా కొంతమంది మనస్సులలో ఒక ఆలోచన వచ్చేసింది అదేమిటంటే ఒక ప్రసంగం చెప్పబడితే ప్రసంగం చెప్పిన వ్యక్తికి డబ్బు ఇవ్వాలి. పౌలు మనస్సులో ఇలాంటి స్వభావం కలదేదీ లేదు -వాస్తవానికి పౌలు చెప్పబడిన ఆలోచనకు పూర్తి వ్యతిరేకమైనది వుంది.

3. ప్రభువు నియమించిన సహాయం పొందుకునే హక్కుల్ని ఉపయోగించకుండా ఒక వ్యక్తి బోధకునిగా లేదా ఉపదేశకునిగా గుర్తించబడగలడు (1 కొరింథీ. 9:15). పౌలు సహాయాన్ని తిరస్కరించినప్పటికీ, అతడు ప్రకటించి బోధిస్తున్నాడు గనుక అతడు ఇంకా ఉపదేశకుడు మరియు బోధకుడై వున్నాడు.

4. ఒక వ్యక్తి గనుక ప్రకటిస్తున్నట్లయితే, ఇది ఆ వ్యక్తిపై ప్రకటించటానికి బాధ్యతను మోపుతుంది. దానిని గూర్చి అతడు అతిశయించటానికి ఇది ఏమీ కాదు -ఇది అవకాశాన్ని బట్టి అతని బాధ్యతగా వుంది. సహాయం వున్నా లేకపోయినా అతడు గనుక ప్రకటించకపోతే అతనికి శ్రమ (1 కొరింథీ. 9:16, 17). సంఘం అంటే ఏమిటి? అనే సందర్భంలో మాత్రమే ఇది అర్థం చేసుకోబడగలుగుతుంది. ఒక సంఘం క్రీస్తు శరీరమై వుంది (రోమా 12:3-8). సాతాను రాజ్యంలో నుండి బయటికి పిలువబడిన ప్రజల చేత అది రూపొందించబడింది. (అపొ. కార్య. 26:18). అది క్రీస్తు చేత పరిపాలించబడుతుంది కాని ప్రతి కీలు సరఫరా వలన అది సమకూర్చబడుతుంది (ఎఫెసీ. 4:14-16).

సంఘమనగా ఏమిటో అనే దాని ప్రకారం పని చేయడానికి ఎలా కోరిక కలిగి యుండవచ్చో ప్రతి సభ్యుడు ఎన్నుకోగలడు. సంఘం అనగా ఏమిటో యేసుక్రీస్తు చేతనే వివరించబడింది -మనుష్యుల చేత కాదు. క్రీస్తు శరీరంలో మనమెలా పనిచేయాలో కోరుకున్న తర్వాత,

కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడు కొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు ఎఫెసీ. 4:1. ఒక క్రైస్తవుడు పని చేయడానికి ఎంచుకునే పనే అతని లేక ఆమె పిలుపై వుంది; కాబట్టి, వారు దీనిని యోగ్యంగా చేయటానికి పిలువబడ్డారు. వారొక వేళ చేయకపోతే వారికి శ్రమ. ఇది బోధించే వారికి, ప్రకటించేవారికి, సేవ చేసే వారికి, ఇచ్చే వారికి, నడిపించే వారికి మరియు ఒక సంఘ వివరణలో పేర్కొనబడిన మిగిలిన జీవితాలో ఉన్న వారికి అన్వయించబడుతుంది. పౌలు, పంపబడినవాడు (అపొస్తలుడు) అనే పాత్రను స్వీకరించాడు. ఇది సువార్తను ప్రకటించే అవకాశాన్ని ఇచ్చింది. ఇది అతని పనిగా మారింది. దీనిని ఒక యోగ్యకరమైన రీతిలో చేయటానికి అతనికున్న నిర్ణయంతో గాని బాధ్యతతో గాని సహాయం అనేది ఏమీ చేయదు.

5. "అట్లయితే నాకు జీతమేమి?" 9:18. ఇది కూడా అతని అలంకారిక ప్రశ్నలలో 18వ ప్రశ్నగా ఉంటుంది. అయితే పౌలు మన కోసం దీనికి జవాబిచ్చాడు, "నేను సువార్తను ప్రకటించు నప్పుడు సువార్తయందు నాకున్న అధికారమును పూర్ణముగా వినియోగపరచుకొనకుండ సువార్తను ఉచితముగా ప్రకటించుటయే నా జీతము." పౌలు "ఎక్కువ మందిని సంపాదించు కొనుటకై అందరికిని" తనను తాను దాసునిగా చేసుకోవడాన్ని బట్టి అతనికున్న స్వతంత్రతను చెప్పుకోవడం కొనసాగిస్తున్నాడు. అతడు వివిధ వర్గాల ప్రజలను గూర్చి మాట్లాడుతున్నాడు. "కొందరిని రక్షింపవలెనని" ఉద్దేశంతో అతడు వారిలోని వ్యక్తిగా మారాడు. 9:19-22. 23వ వచనంలో అతడు ఇలా వ్రాసాడు, "నేను సువార్తలో వారితో పాలివాడనగుటకై దాని కొరకే సమస్తమును చేయుచున్నాను." ఒక ఉపదేశకుని బహుమానం గాని బోధకుని బహుమానం గాని అతని జీతం యొక్క పరిమాణాన్ని బట్టి కాదు. అతడు ప్రకటిస్తున్న రాజ్యంలోనికి తాను పొందే ఆత్మీయ అభివృద్ధిలో అతని బహుమానం ఉంటుంది. అతడు తన స్వాతంత్రాన్ని స్వీకరించాలని ఎన్నుకోవడాన్ని బట్టి మరియు సువార్త గ్రహీతలకు దాసునిగా మారటాన్ని బట్టి అతనికి ఆత్మీయ ఎదుగుదల కలిగింది. అతడు ప్రకటించిన ఆశీర్వాదాలలోను, అతడు ప్రకటించిన విధానంలోను అతడు పాలుపంచుకున్నాడు. "ఆయన యందు నిలిచియున్న వాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొనబద్ధుడై యున్నాడు. 1 యోహాను 2:6. పౌలు యేసు నీతిని జరిగించాడు మరియు ఈ నడక అతడ్ని "మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలికగా" రూపాంతరం చెందించింది. 2 కొరింథీ. 3:18.

"బ్రతకడం కోసం పని చేయక పోవటం" అనే అతని హక్కును త్యాగం చేసాడు. ఇతర సంఘాలను దొంగిలించటం చేత అతడు కొంత సహాయాన్ని పొందాడు (2 కొరింథీ. 11:8). అతడు తన చేతులతో పని చేసాడు కాని అతడు చెప్పినట్లుగా, అది ఒకవేళ ప్రేమ పూర్వకమైన పని కాకపోతే అది అతనికి ప్రయోజనమేమీ సమకూర్చేది కాదు (1 కొరింథీ. 13:2, 3). అతడు ప్రకటించిన ప్రేమ పూర్వక విధానంలో, అతడు ప్రేమగా మారాడు. మనం ఎరిగిన ప్రపంచంలోకి తీసుకువచ్చిన క్రైస్తవులలోని దేవుని పోలికయే ప్రేమ. మనం దేవుడ్ని లోకానికి చూపించి "క్రీస్తు, మహిమ నిరీక్షణ"గా మారతాము. కొలొస్స. 1:27.

ఒక సభ్యుడు సహాయం నిమిత్తం సంఘానికి చేసే విన్నపం ఏ సూత్రంతో చేయబడాలి? ఇది చెల్లుబాటయ్యే విన్నపం కాకపోవచ్చు. వ్యతిరేకక్రమం దైవిక సూత్రానికి మరింత దగ్గరగా ఉంది. ఆ సూత్రం సంఘానికి యేసు చేత ఇవ్వబడినప్పటికినీ, "యెద్దు" పాత్రను ఎవరు నెరవేర్చ గలరో వారు తప్పక నిర్ణయించాలి. దీనికి జ్ఞానం అవసరం. మన జీవిత అనుభవాలకు యేసు సత్యాన్ని అన్వయించే క్రమశిక్షణే దైవిక జ్ఞానం. ఒక వ్యక్తి "ఆత్మీయ విత్తనాన్ని" విత్తటానికి తనను తాను సిద్ధపరచుకోవచ్చు, సహాయాన్ని పొందటానికి ఇది నిర్ణయించే మూలకం కాదు. ప్రసంగించటం అనేది మనం నింపటానికి శిక్షణ ఇచ్చే స్థానమేమీ కాదు. లోక భావంలో ఇది ఒక వృత్తి కాదు.

పౌలు వ్రాసినట్లుగా, "ఇది నేనిష్టపడి చేసినయెడల నాకు జీతము దొరకును. ఇష్టపడక పోయినను గృహనిర్వాహకత్వము నాకు అప్పగింపబడెను." 1 కొరింథీ. 9:17. ఇది ప్రకటించటానికి మరియు బోధించటానికి ఉన్న తలంపుల అంశాన్ని పరిచయం చేస్తుంది. "బ్రతకడం కోసం పని చేయక పోవటం" అనే దానితో ఒకని తలంపు ఏదైనా చేయాలని ఉంటే అది బైబిలు సూత్రాలతో ఏకీభవించేది కాదు. "ఉపదేశకుడు" అనే పదజాలం తరచూ వాడబడినట్లుగా ఒకని తలంపు గనుక "ఉపదేశకుడు" (the preacher) అవ్వాలనుకుంటే, తలంపు సరైనది కాదు ఎందుకంటే ఉపదేశించటం లేదా ప్రసంగించటం మరియు సువార్తీకరణ అనేవి ఒకే విధమైన పని. ఈ తప్పుడు తలంపులు ఎందుకు ప్రయోజనకరమైనవి కావో క్రింద ఉదాహరణలు వున్నాయి:

దయచేసి 1 థెస్స. 2:1-12 చదవండి. పౌలు ప్రకటించటానికి థెస్సలోనికకు ఆ తర్వాత కొరింథుకు వెళ్లినప్పుడు ప్రకటించబడిన దానికి ఇవ్వబడే డబ్బు సంపూర్తిగా అక్కడే వదిలి వేయబడింది. సువార్తికుల తలంపు ఒకవేళ ధనాపేక్ష కావచ్చేమో అని ఆలోచించే ప్రజలు తెలుసుకోవాలని కోరుకుంటారు. పౌలు మరియు అతని బృందం తమ చేతులతో పని చేయటాన్ని బట్టి తాము ధనాపేక్ష గలవారు కాదని ఋజువు చేసుకున్నారని గమనించండి. ఒకవేళ బోధకుడు గాని ఉపదేశకుడు గాని వారు పని చేసే విధానంలో గనుక వ్యక్తిగత మహిమ కోసం ఎదురు చూస్తుంటే ప్రజలు ఆశ్చర్యపడతారు. ఒక సువార్తికుడు యేసునే ప్రకటిస్తాడు, కాని తనను తాను ప్రకటించుకోడు. వారు ప్రజలకు చక్కనివారే కాని మనం ఈ సందర్భంలో చూస్తుండగా

వారు తండ్రులవలె మరియు తల్లుల వలె చక్కని వారు. వారి తలంపులు సేవ చేయటం కోసమే వున్నాయి. వారు ప్రకటించే సువార్త ఏమిటంటే దేవుడు యేసుక్రీస్తు ద్వారా మానవాళికి సేవ చేస్తున్నాడు.

సువార్త ప్రకటించబడుతూ ఉంది మరియు ఆ ప్రకటించే వ్యక్తి కూడా అలాగే వుండాలి. గనుక ఇప్పుడు ఒక ప్రశ్న వస్తుంది, "మరి ఒక వ్యక్తి సహాయాన్ని ఎలా పొందుతాడు?" ప్రకటించటం అనేది ఒక సేవ. పెద్దలే తమ్మును తాము తప్పక ఋజువు చేసుకోవాల్సివుండగా మరి ప్రకటించేవారు మరియు బోధించేవారు ఎందుకు ఋజువు చేసుకోకూడదు? 1 తిమోతి 3:10 చూడండి. ఉపదేశకుల పాఠశాలలో చదవటం లేదా బైబిలులో ఒక డిగ్రీ సంపాదించటం అనేది కేవలం ఆ వ్యక్తి అభ్యసించటానికి తనను తాను క్రమశిక్షణ చేసుకోగలడని మాత్రమే ఋజువు చేస్తుంది తప్ప 1 కొరింథీ. 9వ అధ్యాయంలో పౌలు మాట్లాడేది దీనిని గూర్చి కాదు.

1 యోహాను 3:1-4. ఇది సంఘాలకు మరియు సువార్తికులకు ఒక పరిపూర్ణమైన మాదిరి. 1 కొరింథీ. 12:1-11లో యేసు ఆత్మీయ బహుమానం సంపూర్తి అయిన తర్వాత బైబిలులో మనకున్న మాదిరి ఇది ఒక్కటే కావచ్చు. అపొస్తలుడైన యోహాను పత్రికను వ్రాసాడు ఫిలిప్పు లాగ సంఘంలో నుండి బయటికి వెళ్లిన సంఘ సభ్యులు ఒక ప్రత్యేక విధానంలో బహుమానం పొందటం కనిపించదు -అపొస్తలుల కార్యములు ఎనిమిదో అధ్యాయాన్ని చూడండి. యోహాను తను వ్రాసిన పత్రిక గాయుకు వ్రాసాడు కాని "ఆయన నామం" నిమిత్తం బయటికి వెళ్లిన ఈ సువార్తకులను చూసే సంఘాలకు వర్తమానం వ్రాయబడింది. 3 యోహాను 7. ఒక ఉపదేశకునికి సహాయం చేయడానికి మనం పొందే దైవిక సూత్రం. ఎనిమిదో వచనంలో వుంది. "మనము సత్యమునకు సహాయకులమవునట్టు అట్టివారికి ఉపకారము చేయబద్ధులమైయున్నాము." ఎవరు చేయబద్ధులై యున్నారు? యోహాను చేసిన సంఘంలో వారిని బయటికి పంపాడు. కొంత మంది సంఘ సభ్యులు క్రీస్తు శరీరంలో సువార్తీకరణను తమ పాత్రగా ఎంచుకున్నారు. ఈ క్రీస్తు శరీరమే క్రీస్తు సంఘము లేదా దేవుని సంఘము. యేసును గూర్చి మరియు ఆయన సిలువ వేయబడటాన్ని గూర్చి ప్రకటించే నిమిత్తం వారు బయటికి వెళ్లారు. వారు ఎక్కువ డబ్బును గాని అసలు లేకుండా గాని వెళ్లినట్లు కనబడుతుంది. వారు సువార్తీకరణ చేయబడిన వారి నుండి డబ్బును స్వీకరించలేదు. అలాగే సంఘాలు వారిని గూర్చి పట్టించుకోవాలని ఆశించబడ్డాయి - అంటే వారిని గూర్చి జాగ్రత్త తీసుకుంటే వారు పని చేయాల్సిన అవసరం ఉండదు. ఎవరైనా ఇలా అడగవచ్చు; ఈ కార్యక్రమంలో పదవీ విరమణ కాలం ఎప్పుడు? భూమి మీద మన కాలానికి ఒక్కటి కూడా లేదు, కాని పరలోక మందు ఒక శ్రేష్టమైనది వాగ్దానం చేయబడింది (1 పేతురు 1:3-5). పౌలు యొక్క స్వక్రమశిక్షణ అభ్యాసాన్ని ఉపదేశకులందరూ మరియు బోధకులందరూ అనుసరించటానికి చక్కగా పాటిస్తారు.

> *ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేను భ్రష్టుడనైపోదునేమో అని నా శరీరమును నలగగొట్టి దానిని లోపరచుకొనుచున్నాను.* *1 కొరింథీ. 9:27.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. క్రైస్తవులు స్వాతంత్ర్యులు. మన స్వాతంత్ర్యాన్ని ఉపయోగించటానికి మనం ఎన్నుకునే ముందు మనం జవాబు చెప్పాల్సిన రెండు ప్రశ్నల్ని పేర్కొనండి.
2. వివరణాత్మక పని (hermeneutical work) అంటే అర్థం ఏమిటి?
3. ఈ పాఠం కొరకైన వాక్య భాగంలో పంతొమ్మిది ప్రశ్నలను అడగటానికి పౌలు యొక్క కారణం ఏమిటి?
4. క్రీస్తు రాజ్యము ఏ భావంలో దేవుని రాజ్యము వంటిదై వుంది?
5. 1 కొరింథీ. 4:1-5 ఆధారంగా మరియు 1 కొరింథీ. 9:1, 2లో ఉన్న పౌలు అలంకారిక ప్రశ్నల ఆధారంగా మనం ఆలోచించాల్సిన ముగింపు ఏమిటి?
6. కొరింథీ సంఘం పౌలు తన అపొస్తలత్వానికి ముద్రగా వుందని చెప్పిన మాటకు సంబంధించి 2 కొరింథీ. 1:3-6ను వివరించండి.
7. మన అంతిమ తీర్పు నొద్ద ఒక ఉపదేశకుడు మరియు ఒక బోధకుడు చర్చించటానికి ఆశించబడే అంశం ఏమిటి?
8. క్రైస్తవులు పరిగెత్తే పందెపు రంగంలో ఉన్న ముగింపు గీతకు మరియు క్రీడాకారులు పరిగెత్తే పందెపు రంగంలో ఉన్న ముగింపు గీతకు తేడా ఏమిటి?
9. దేవుని వాక్యాన్ని ప్రకటించేవారి కోసం మరియు బోధించేవారి కోసం సహాయాన్ని అందించాలని పౌలు చెప్పిన వాక్యం బైబిలులో ఎక్కడ కనబడుతుంది?
10. "జంతువుల పట్ల కనికరం" కలిగియుండాలనేటట్లుగా పౌలు యొక్క "యెద్దు పోలిక" అపార్థం చేసుకోబడకుండా అతడు ఏం చేసాడు?
11. "కళ్లము త్రొక్కుచున్న యెద్దు మూతికి చిక్కము పెట్టవద్దు" అనే దానిని గూర్చి పౌలు చేసిన బోధను కొరింథీ సంఘం అర్థం చేసుకుంది అని నమ్మటానికి రెండు కారణాలను తెలియ జేయండి.

12. కొరింథీ సంఘం నుండి సహాయాన్ని పొందకుండా తిరస్కరించిన పౌలు అదే సమయంలో అర్హతగల ఉపదేశకుల కోసం మరియు బోధకుల కోసం సహాయాన్ని అందజేయాలని అతడు నైపుణ్యంతోను మరియు పట్టుదలతోను పడిన కష్టాన్ని మనమెలా అర్థం చేసుకుంటాం?

13. సాధారణంగా, పెద్దలు గాని బోధకులు (teachers) గాని సంఘం చేత సహాయం పొందుకున్నారని మనం వినము. ఉపదేశకులకు (preachers) వర్తించే అవే లేఖనాలు వాళ్లకు కూడా వర్తించేటప్పుడు వారు సహాయం పొందుకోవాలనే ఆలోచనను క్రైస్తవుల మనస్సులో పని చేయకుండా చేసింది ఏమిటి?

14. "పూర్తి సమయం" బోధకునిగా వున్న వ్యక్తి సహాయం పొందాలనే హక్కును స్థాపించే ఒక లేఖనాన్ని తెలియజేయండి.

15. 2 తిమోతి 2:3-7లో "పూర్తి సమయం" ఉపదేశకుడు మరియు బోధకుడు గురించి పౌలు ఇచ్చిన వివరణను వివరించండి.

16. "........................." అని చెప్పినప్పుడు పౌలు దేని గురించి మాట్లాడుతున్నాడు?

17. పౌలు పోలికలో ఉన్న "యెద్దు" పాత్రను నెరవేరుస్తామని చెప్పుకునే ప్రజల కోసం తగిన జీతాల దృక్పథం అనేది పౌలు ఈ మాట ప్రస్తావించిన సందర్భంలో ఈ దృక్పథం ఒక సంఘం తోటి క్రైస్తవునికి అతడు పనిచేయాల్సిన అవసరం లేకుండా సహాయం చేయడానికి ఉన్న దైవిక సూత్రాలతో ఎలా సరిపోతుంది?

18. దయచేసి 1 కొరింథీ. 9:15-23 జాగ్రత్తగా చదవండి. ఈ లేఖనం పనిచేసే "యెద్దు" అనే పాత్ర పట్ల ఉపదేశకుని లేదా బోధకుని దృష్టిని తెలియజేస్తుంది. క్రీస్తు శరీరంలో ఈ క్రైస్తవ పాత్రను వారెలా చూస్తారో వివరించండి.

19. పైనున్న లేఖనాల్ని అర్థం చేసుకోవడానికి ఒక సంఘాన్ని గూర్చిన బైబిలు వివరణను మనం ఎందుకని తప్పక అర్థం చేసుకోవాలి?

20. 18వ వచనంలో ఉన్న పౌలు అలంకారిక ప్రశ్న "అట్లయితే నాకు జీతమేమి?" 15-23 వచనాల్లో ఎలా పని చేసింది?

21. థెస్సలోనీకయులకు పౌలు వ్రాసిన పత్రిక ఆధారంగా, వెలుపటి వారికే గాని లేదా లోపటి వారైనా వారి పసితనపు స్థితిలో ఉన్నవారికి గాని సువార్తతో పాటుగా ఆర్థిక సహాయం అనేది అంశంగా ఎందుకని ఉండకూడదు?

22. 3వ యోహాను పత్రికలో సువార్తికుల సువార్తీకరణ మరియు సహాయం అనేవి ఎలా పని చేస్తాయి?

23. పౌలు ఎందుకని తన వ్యక్తిగత క్రమ శిక్షణపై అత్యంత శ్రద్ధ కలిగియున్నాడు?

24. 1 కొరింథీ. 9:21లో, ధర్మశాస్త్రం లేనివారికి పౌలు వారిలో ఒకడిగా మారెనని చెప్తున్నాడు; అయినా సరే అతడు విడిపించబడని ఒక నియమము వుంది. అదేమిటి?

25. క్రీస్తు శరీరంలో ఒక వ్యక్తి పని చేసే అవకాశంలో ఆర్థిక సహాయం భారం ఎంత వరకూ ఉంటుంది? ఇది క్రీస్తు శరీరంలో ఒక పూర్తి బోధకునిగా లేదా ఉపదేశకునిగా పని చేసే అవకాశానికి అన్వయించబడుతుందా?